RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 144 పేజీలు: 08 ఆదివారం09నవంబర్2025



# శేషాచలం అడవుల్లో పవన్ కళ్యాణ్

ప్రజా గొంతుక డెస్క్ తిరుపతి జిల్లామామండూరు అటవీ ప్రాంతంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ శనివారం విస్తృతంగా పరిశీలించారు. నాలుగు కిలోమీటర్ల మేర అడవిలో ప్రయాణించి, అందులో రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన నడుస్తూ ప్రతి చెట్టునీ స్వయంగా పరిశీలించారు.ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురు వంటి వృక్షాలతో పాటు శేషాచల పర్వత శ్రేణుల్లో మాత్రమే కనిపించే అరుదైన మొక్కలను కూడా ఆసక్తిగా పరిశీలించారు. అటవీ అధికారుల నుంచి వాటి లక్షణాలు, సంరక్షణ చర్యలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది . కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం రాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండ గా, ప్రస్తుతం మరింతగా పడిపోయాయి.తెలుగు రాష్ట్రాల్లో రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. వర్షాలు దాదాపుగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో చలి పెరుగుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. .



## వీధి రౌడీ భాషను మార్చుకోవాలి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సీఎం రేవంత్ తీరుపై విమర్శలు గుప్పించారు. ఆయన సీఎం హోదాలో ఉన్నానన్న విషయం మరిచి, వీధి రౌడీలా మాట్లాడుతున్నారన్నారు."కాలేజ్ యాజమాన్యాల తాట, తోలు తీస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన వాళ్లపైన మీ వీరంగమా? మాట తప్పింది మీరు. అందుకే వాళ్లు కాలేజ్ లు బంద్ చేశారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి.. కాలేజ్ యాజమాన్యాలను బెదిరిస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన.. కాలేజ్ యాజమాన్యాల తరపున మేము పోరాడుతాం. సీఎం వీధి రౌడీ భాషను మార్చుకోవాలి" అని సూచించారు. "మేము ఇక్కడకు రాగానే కాలేజ్ పిల్లలు మన వద్దకు వచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.



## కెసిఆర్, రేవంత్ రెడ్డి బ్యాడ్ బ్రదర్స్


ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం కేసీఆర్లే. సీఎం రేవంత్‌రెడ్డి, బ్యాడ్ బ్రదర్స్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఇద్దరూ తెలంగాణ పాలిట శాపంగా మారారని, వీరికి మూడో బ్యాడ్ బ్రదర్‌గా అసదుద్దీన్ ఒవైసీ తోడయ్యారని ఆరోపించారు. కేటీఆర్, కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

## 48 గంటలలో నేనువస్తున్న

ప్రజా గొంతుక డెస్క్ భక్తులు నిత్యం అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తారా? భక్తుల మనోభావాలు పట్టవా? పోనీ అదే రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటినెందుకు కూల్చివేయలేదు? హిందువులంటే అంత చులకనా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరిఖని యంత్రాంగానికి 48 గంటల సమయమిస్తున్నానన్నారు. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఆలోపు పునర్నిర్మించాలన్నారు. లేకపోతే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను గోదావరిఖనికి వచ్చి, దగ్గరుండి మసీదులన్నింటినీ కూల్చివేయిస్తానని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.



## డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టొద్దు



ప్రజా గొంతుక డెస్క్ రంగంలోకి దిగిన మార్కెట్ నియంత్రణ మండలి సెబీ.. డిజిటల్ గోల్డ్ లేదా ఈ-గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టేవారిని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటి పెట్టుబడులకు దూరంగా ఉండాలని మదుపరులకు సూచించింది

## నువ్వు టెంప్ట్ అవ్వకు.. కేటీఆర్‌కు కేసీఆర్ ఫోన్

ప్రజా గొంతుక డెస్క్ ఇటీవల నన్ను రేవంత్ రెడ్డి తిట్టినప్పుడు, కేసీఆర్ ఫోన్ చేశారు.. ఓడిపోతున్నామనే విషయం రేవంత్‌కు అర్థమయింది, అందుకే ఫ్రస్టేట్ అవుతున్నాడు.. నువ్వేం టెంప్ట్ అవ్వద్దు.. ఎదుగుతున్న నాయకుడు సంయమనంతో, హుందాగా మాట్లాడాలి.. అన్ని పార్టీల అధ్యక్షులు ఈ పద్ధతి పాటిస్తే, రాజకీయాలకు హుందాతనం పెరుగుతుంది.. ఈ సంస్కృతికి మనేమే పునాది వేద్దాం" అని కేసీఆర్ తనతో అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం09నవంబర్2025

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

## హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు నాడు తల్లాడ పట్టణంలోని కొత్తగూడెం రూట్లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి పరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో విధాలుగా సొంత అన్నలాగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంద దండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అలాంటి రేవంత్ రెడ్డి గారు ఎల్లప్పుడూ మంచిగా ఉండాలని వారి యొక్క సేవలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, పార్థసారధి, తోట మురళి, లక్ష్మారెడ్డి, వేమిశెట్టి శంకర్, రేగళ్ల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జయంతి వేడుకలు



ప్రజా గొంతుక / మల్యాల నవంబర్08మల్యాల మండల కేంద్రంలో ని సోనియా గుడి వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మల్యాల మండల కేంద్రంలో సోనియమ్మ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేకు కత్తిరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ వెలుమా లక్ష్మారెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యక లక్ష్మణ్, తోట్ల చంద్రశేఖర్, నాగులపేట సంజీవ్, వీరభతిని ప్రసాద్ తాళ్ల హరినాథ్, నులుగొండ సురేష్, అల్లూరి రాజిరెడ్డి, మంద తిరుపతి సుల్తాన్ సుదర్శన్, సల్మాన్, సొంత ప్రకాష్ రెడ్డి, స్వామి రెడ్డి, ఎండి ఇమామ్, అంజిరెడ్డి, గడి అనిల్, నల్లపు మల్లేశం, మనోజ్ క్రాంతి, కోరే రెడ్డి ,జంగిలి హనుమంతు, మల్లయ్య, భోగరాజు, శంషుద్దీన్, మురళి, సాయి, రాజేశం, బాల హనుమాన్లు, వీరభద్ర పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎల్ ఏ.సారు మీరైనా స్పందిస్తారా లేదా






మహమ్మదాబాద్ నవంబర్ 8ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండల కేంద్రం లో వివాదాస్పద స్థలం నవ జీవన రి క్రియేషన్ స్థలం చుట్టూ గ్రామస్థులు 200 మందికి పైగా సామూహిక నిరసన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గుళ్ల చెన్నయ్య మాట్లాడుతూ ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులు చందాలు వేసుకొని నిర్మించుకున్న క్లబ్ లో నేను కూడా అనేక పౌరాహిక నాటకలు నేర్పాను. తర్వాత వెటర్నరీ హాస్పిటల్ రాన్ అయింది అట్టి బిల్డింగ్ కూల్చడం. మా గ్రామ ప్రజలు సాహించారు అధికారులు వెంటనే వారి తప్పు ను సరిదిద్దుకో వాలి అని అన్నారు.మాత్య సహకార సంఘం అధ్యక్షులు కొత్త నర్సింలు మాట్లాడుతూ నా చిన్నప్పటి నుండి ఉన్నా భవనానికి నాలా ఇవ్వడం ఏమిటి. ఊర్లో ఎవ్వరు లేరు అనుకున్నారా మి ఇష్టం ఉన్నట్లు చేస్తా అంటే ఇక్కడ ఎవ్వరు ఊరుకోరు అని అన్నారు మంగం పెట్ తాండ మాజీ సర్పంచ్ గీత పాండు మాట్లాడుతూ నూతన మండల కేంద్రం లో మహిళా సమాఖ్య బ్యాంక్ అవసరం ఉంది కాబట్టి మహిళలందరు పెద్ద మొత్తము లో పాల్గొందాం అని అన్నారు. సామజిక కార్యకర్త గోపాల్ మాట్లాడుతూ ఇది మండల మహిళా సమాఖ్య కూ సాధించే వరకూపోరాటం ఆగదు అన్నారు అనంతరం గ్రామస్థులతో కలిసి బస్టాండ్ లో రోడ్డు పైనా నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో. రాజేశ్వర్, మంగంపేట్ సర్పంచ్ గీత పాండు, ఈ. పవన్ కుమార్, ముస నర్సింహులు, చిట్యాల నరేష్, కొత్త నర్సింలు, దస్తయ్య, మరియూ గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంప్రజా గొంతుక న్యూస్ నవంబర్ /8 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు:: ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలోశనివారం జరుపుతున్నారు అశ్వాపురం:: సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ (ఓరుగంటి వీరయ్య భవనం) కార్యాలయంలో శనివారం నాయకులు కార్యకర్తలతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డికి సామాన్య ప్రజల కష్టసుఖాలు తెలుసని అన్నారు. అందుకే అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని ఆయన రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ బాబు, తూము పెద్ద రాఘవులు ,ఉష అనిల్,భూరెడ్డి వెంకట్ రెడ్డి,ఆవుల రవి ,బట్టా సత్యనారాయణ , కొండబత్తుల ఉపేందర్, మాదినేని రాంబాబు,చెంచాల రాము,పద్దం నరసింహారావు, బొరాసు సంపత్, చింతా రవి . కోలా శశికాంత్,తెల్లం వీరభద్రం, కొప్పుల శ్రీనివాసరెడ్డి, బాలినేని మల్లేష్ .కుంజ జాన్, ఎస్కెమోసింగ్,వేముల విజయ,సోడేవెంకటేశ్వర్లు,వెంకటనరసయ్య,అంజి బాబు ,గుడ్ల వెంకన్న,ఎస్.కె షారు ,తోటసత్యనారాయణ,భూతం వెంకన్న,పాయం రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు





# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

సత్తుపల్లి నవంబర్ 8, ప్రజా గొంతుక న్యూస్ :కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు. కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడలను రద్దు చేయాలి. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు. సిఐటియు సత్తుపల్లి పట్టణ 8వ మహాసభ సత్తుపల్లి పట్టణంలో కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది మహాసభ ప్రారంభ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు బడే మియా జండా ఆవిష్కరణ చేశారు అనంతరం మహాసభ చెరుకూరి శ్రీనివాసరావు, రామేశ్వరి అధ్యక్షతన మహాసభ జరిగినది,కేంద్ర ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ అవకాశాలు కల్పిం చాలని, పెరుగుతున్న ధరలకు అను గుణంగా కార్మికుల వేతనాలు వెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని 21 మందితోఎన్నుకున్నారు, సిఐటియు సత్తుపల్లి పట్టణ కన్వీనర్, కొలిక పోగు సర్వేశ్వరరావు, కో కన్వీనర్ చెరుకూరి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో దాస్ ఎస్కే హుస్సేన్ శ్రీనివాసరావు రామేశ్వరి, సైదా ,జమాల్ జగన్నాథం, సుశీల అప్పారావు, రంగయ్య, రాము, సువర్ణ, రమాదేవి, వెంకట్ ,మహేష్, రాంబాబు, భాష, అర్జున్, సర్దార్, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, భాస్కర్, సనందన్ రావు, సండే సత్యం, మోహన్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# బి.జే.పి.పార్టీ.ఆధ్వర్యంలో లాల్ క్రిష్ణ అద్వానీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల భారతీయ జనతా పార్టీ.ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని లాల్ క్రిష్ణ అద్వానీ జన్మదిన వేడుకలు బీజేపీ మండల కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. రథయాత్ర తో దేశం మొత్తం కాషాయ జెండాను విస్తరింపజేసిన యోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని భారతరత్న శ్రీ లాల్ కృష్ణ అద్వానీ 97వ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగినది. అనంతరం అందరికీ మిఠాయి పంచడం జరిగినది.భారతదేశపు అత్యున్నత రాజనీతిజ్ఞులలో ఒకరు,తరతరాలుగా బిజెపి కార్యకర్తలకు మార్గదర్శక కాంతిపుంజమైన భారతరత్న.ఆదర్శనీయలు,పూజ్యులులాల్ కృష్ణ అద్వానీ జీకి పుట్టినరోజు శుభాకాంక్షలు.నిజమైన దార్శనికుడైన అద్వానీ జీ జీవితం జాతీయత, ప్రజాస్వామ్యం మరియు సాంస్కృతిక గర్వం యొక్క ఆదర్శాల పట్ల అచంచలమైన నిబద్ధతకు ఉదాహరణగా నిలిచిన అభినవ సర్దార్.ఆయన నాయకత్వం, సమగ్రత, వినయం భారతీయ జనతా పార్టీని మాత్రమే కాకుండా భారతదేశ రాజకీయ ప్రయాణాన్ని కూడా ప్రభావితం చేసిన ఉక్కుమనిషి.ఆయన ఆశీస్సులు మనల్ని నడిపిస్తాయి. ఆయన ఆశయాలు మన బాటలో వెలుగుల్ని పూయిస్తాయి. యుగపురుషుడికి వినయతపూర్వక జన్మదిన జేజేలు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ మెంబర్ బాబా పాహిం జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరు రమణ మండల కార్యదర్శి ముత్తారం శ్రీనివాస్ చారి.పరిష్కవినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు నూతన,పట్టణ కన్వీనర్ గా,సర్వేశ్వరరావు:




సత్తుపల్లి నవంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్:కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడలను రద్దు చేయాలి. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు. సిఐటియు సత్తుపల్లి పట్టణ 8వ మహాసభ సత్తుపల్లి పట్టణంలో కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది మహాసభ ప్రారంభ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు బడే మియా జండా ఆవిష్కరణ చేశారు అనంతరం మహాసభ చెరుకూరి శ్రీనివాసరావు, రామేశ్వరి అధ్యక్షతన మహాసభ జరిగినది,అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాల రాసిందని సిఐటియు రాష్ట్ర నాయకులు చలమాల విఠ్రలావు మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలంగా కార్మికుల బతుకులు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ అవకాశాలు కల్పిం చాలని, పెరుగుతున్న ధరలకు అను గుణంగా కార్మికుల వేతనాలు వెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని 21 మందితోఎన్నుకున్నారు, సిఐటియు సత్తుపల్లి పట్టణ కన్వీనర్, కొలిక పోగు సర్వేశ్వరరావు, కో కన్వీనర్ చెరుకూరి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో దాస్ ఎస్కే హుస్సేన్ శ్రీనివాసరావు రామేశ్వరి, సైదా ,జమాల్ జగన్నాథం, సుశీల అప్పారావు, రంగయ్య, రాము, సువర్ణ, రమాదేవి, వెంకట్ ,మహేష్, రాంబాబు, భాష, అర్జున్, సర్దార్, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, భాస్కర్, సనందన్ రావు.సండే సత్యం, మోహన్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా

# వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం



కుత్బుల్లాపూర్ నవంబర్ 08 ( ప్రజా గొంతుక )జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ జయశంకర్ కమ్యూనిటీ హాల్లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా - శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్, డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా ఎఫ్ఫెనెండి, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ లు హాజరయ్యారు.జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వడ్డెర సమాజానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను వివరించారు.వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడం, ప్రతి వడ్డెరకు ఉచిత లేబర్ కార్డులు, 50 ఏళ్ల పైబడిన వారికి పింఛన్లు, ప్రమాద బీమా, వడ్డెర గురుకులాల స్థాపన, ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డెర కార్పొరేషన్‌కు 1000 కోట్ల బడ్జెట్, మైనింగ్ అండ్ ప్రభుత్వ పనుల్లో 20% రిజర్వేషన్, క్రషర్లు, కంప్రెసర్లు, జెసిబీలకు 50% సబ్సిడీ, భూముల కేటాయింపు, మౌలిక వసతులు, రాజకీయ ప్రాధాన్యం వంటి 14 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... "రక్తం చెమట చిందించి రాళ్లను కొట్టి నిర్మాణాలకు పునాది వేసిన వడ్డెర్లు హైదరాబాద్ అభివృద్ధికి వెన్నెముక లాంటి వారన్నారు.పీజేఆర్ కాలంలో వడ్డెర్లకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని కానీ టీఆర్ఎస్ పాలనలో అవి రద్దయ్యాయన్నారు. ఇప్పుడు పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది" అని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... "హైదరాబాద్‌లో వడ్డెర్లకు 5 ఎకరాల స్థలం కేటాయిస్తామని లేబర్ కార్డులు ప్రమాద బీమా పథకాలు త్వరలో అమల్లోకి వస్తాయన్నారు. మంత్రి అజారుద్దీన్, "వడ్డెరల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు అందరూ ఏకస్వరంగా వడ్డెర సంఘం డిమాండ్లు న్యాయమైనవని వాటిని అంగీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం నాయకులు వల్లెపు శివకుమార్, గుంజ రేణుక, వేముల యాదయ్య, వల్లెపు నరసింహారావు, పల్లపు సమ్మయ్య, గుంజ నారాయణ, బత్తుల లక్ష్మీకాంతయ్య, వేముల భరత్, బోదాసు రవి, వేముల సత్యం, పల్లపు రమేష్, జెరిపాటి రాజు, వల్లెపు గిరీష్, గుంజ ఆంజనేయులు, దండగుల శేఖర్, బండారి కుమార్, బోదాసు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

బిజెపి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు ప్రజా గొంతుక నవంబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలం లో తోగ్గుడెం,చితలగుంపు గ్రామలలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభాలను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు యర్రగొర్ల రామారావు మాట్లాడుతూ.భూమి,బుక్తి,విముక్తి పోరాటం లో వీర మరణం పొందిన అమరులకు మరణం లేదని,విప్లవ ఉద్యమం లో వారు జీవించి ఉంటారని,దున్నే వానికి భూములు కావాలని,దోపిడీ,రాపిడి,పీడ,అణిచివేత లేని,స్వేచ్ఛ గా బతికే సమాజం కావాలని,అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారాని,పిడిత ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చారాని,వారి ఆశయాలు సాధించడానికి ప్రజాపంథా పోరాటాలే మార్గం అని,ప్రపంచ దేశాలలో సామ్రాజ్య పెట్టుబడి విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తున్నాయి అని,భారతదేశంలో కూడా పెద్ద ఎత్తున్న తిరుగుబాటు వస్తున్నాయి అని,పాలక ప్రభుత్వాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయి కానీ సమస్య పరిష్కారం చేయడం లేదని,ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసి ఉద్యమాలని ఆపలేరు అని అన్నారు.100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశ మార్పు కోసం ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు అని అన్నారు.బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కులతత్వ మతతత్వ రాజకీయాలను రెచ్చగొడుతూ పేద ప్రజల పైన దళితుల పైన మైనార్టీల పైన దాడులు చేస్తుంది వారి హక్కుల కోసం పోరాడుతున్న విప్లవ పార్టీ నాయకులను ఎన్కౌంటర్ పేరుతోనీ చంపుతున్నారు.ఆపరేషన్ కగార్ పేరుతోటి అడవిలో ఉన్న సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా అడివి హక్కులు చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆదివాసుల గిరిజనుల పైన తీవ్రమైన నిర్బంధాన్ని పెట్టింది బూటకపు ఎన్కౌంటర్ చేస్తూ వందల మందిని చంపుతున్నారు.పోడు భూములు చేసుకున్న రైతులకు నేటికీ పట్టాలిచ్చే పరిస్థితి లేదు.అడవిని కాపాడుతున్న ఆదివాసులపై కుట్ర కేసుల పెడుతూ అడవి సంపదను కూడా దోచుకుంటున్నారు అకాల వర్షాలతోటి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్ట పరిహారం అందించడం లేదు అని అన్నారు.బిజెపి మోడీ ప్రభుత్వం కుల,మత,దేవుడు పేరుతో ప్రజలను విభజిస్తూ పాలన చేస్తున్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారు.వీరికి బుద్ధి చెప్పే విధంగా హామీలు అమలు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచారు.అమరుల ఆశయా సాధనకై పోరాడుదాం అని అన్నారు.కార్యక్రమంలో మడివి రమేష్,మడివి ఇరుము,మడకం సంతోష్,మడకం ఇరుము,మడివి రాము,కోవసి హైతు,పున్నెం రమేష్,మడకం లక్ష్మణ్,మాడివి మహేష్,పోడియం రాజు మరియు సోడే భద్రు తదితరులు పాల్గొన్నారు.




## కేశంపేటలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు షాద్‌నగర్ / కేశంపేట, నవంబర్ 08 (ప్రజా గొంతుక) :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి, అనంతరం కేశంపేట చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ"ప్రజల కోసం పనిచేస్తూ, నిజమైన ప్రజాసేవకుడిగా సీఎం రేవంత్ రెడ్డి ఎదగడం రాష్ట్రానికి శుభపరిణామం. సంక్షేమ పథకాలతో పేదల అండగా నిలుస్తూ, విద్య, వైద్యం, యువత అభివృద్ధికి కీలకంగా పనిచేస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు నడిపే శక్తి, దూరదృష్టి రేవంత్ రెడ్డికి ఉంది. భగవంతుడు ఆయన్ను ఆయురారోగ్యాలతో కాపాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని అన్నారు.ఇతర నాయకులు మాట్లాడుతూ"ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య తిరిగే, వారి అండగా నిలిచే నాయకుడే నిజమైన ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి అలాంటి నాయకుడు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన మరింత బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోజెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గిరి,డైరెక్టర్లు భాస్కర్ గౌడ్, కరుణాకర్, శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్, పర్వతాలు, రావుల పెంటయ్య, నర్సింలు,మనోహర్, రాములు, జంగయ్య, కృష్ణయ్య, అమీర్,రాఘవేందర్, నాగేష్, పాండు, భీమయ్య, ప్రకాష్,గోపాల్, శ్రీకాంత్, హరీష్, నరేందర్, రాజేష్, ముత్యాలు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో150మాస్టర్లపై గుర్తింపు సంఘాల మౌనం దేనికోసం.??



ఆర్కే న్యూట్రిక్ కార్మికులు సర్కులేషన్ రద్దు చేయాలని గని మేనేజర్ కి వినతిపత్రం ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం శ్రీరాంపూర్ ఆర్కే న్యూట్రిక్ లో సింగరేణిలో గైర్హాజర్ 150 రోజులు.సర్కులర్లో పొందుపరిచిన నిబంధనలు కార్మికులకు అందరికీ ఇబ్బందికరంగా మారనున్నది యూనియన్లకు అతీతంగా ఆర్కే న్యూట్రిక్ కార్మికులు నిరసన తెలిపినారు కొత్తగా వచ్చిన సర్క్యులర్లో. నెలలో 16 మాస్టర్లు కచ్చితంగా చేయగలరని ఒకవేళ చేయనిచో కార్మికుడి కుటుంబ సభ్యులతో కౌన్సెలింగ్ చేయించిచార్జీట్ ఇవ్వడం జరుగుతుందని అలాగే.ఇంక్రిమెంట్ కటింగ్. తో కార్మికులకు ఎంతో నష్టం జరుగుతుందని తక్షణమే కొత్త నిబంధనాలను ఎత్తివేయాలని అంతర్గత మైన్స్ సమస్యలు పరిష్కరించాలని అధికార గుర్తింపు సంఘాలు ఈ నిబంధనల పై ఇప్పటివరకు మౌనం పాటించుటపై కార్మికులు మండి పడుతున్నారు కార్మిక సంఘాలు మౌనంగా ఉన్నాయని యూనియన్లను పక్కనపెట్టి ఆర్కే న్యూట్రిక్ ఉద్యోగులందరూ కలిసి సమస్యను మేనేజర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసినారు సానుకూలంగా స్పందిస్తూ సర్కులర్ విషయం నా పర్దికాకున్నా సింగరేణి పై ఆర్కే న్యూట్రల్ మేనేజర్ శ్రీనివాసు పేర్కొన్నారని కార్మికులు మీడియాకు తెలియజేసినారు



## ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు

ప్రజాగొంతుక/ హైదరాబాద్/ నవంబర్/ 8రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు నూతన వధూవరులు తేజానాయక్-తేజస్విలను ఆశీర్వదించారు.మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ -సీతామహాలక్ష్మీ దంపతుల ఏకైక కూతురు తేజస్వి పెళ్లి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి వాస్తవ్యులు ధరావత్ వెంకన్న (లేట్)-వసంత దంపతుల జ్యేష్ఠ కుమారుడు తేజానాయక్ తో శనివారం ఘనంగా జరిగింది.మేడ్చెల్ జిల్లా అంతాయ్ పల్లిలోని ఏస్ఏన్ఆర్ పుష్ప కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## యువకునికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద యువకునికి బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చిరు ఆర్థిక సహాయాన్ని సంస్థ సభ్యులు శనివారం అందజేశారు. భద్రాచలం భూపతి రావు కాలనీకి చెందిన వేల్పుల చక్రవర్తి అనే యువకుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో బి ఎల్ ఎఫ్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ తాటి మల్లేష్ బాధిత యువకునికి 2000 రూపాయలను తక్షణ సహాయంగా అందజేసి, యువకునికి వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. భద్రాచలంలోని భూపతి రావు కాలనీకి చెందిన వేల్పుల దాసు, సుజాత దంపతుల కుమారుడు వేల్పుల చక్రవర్తి అనే యువకుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కిడ్నీ పూర్తిగా పాడవడంతో శాస్త్ర చికిత్స ద్వారా కిడ్నీ మార్పిడి చేయవలసిన అవకాశం ఉందని, అందుకు సంబంధించిన వైద్య పరీక్షలకు 15 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. ప్రస్తుతం చక్రవర్తి ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు. తండ్రి దాసు పెయింటర్ గా, తల్లి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో స్వీపర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న వీరికి కుమారుడు వైద్య ఖర్చు భారంగా మారడంతో దాతల సహాయ సహకారాలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలోని సమస్యను తెలుసుకున్న బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహక సభ్యుడు విజయ్..... మిగతా సభ్యుల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణ సహాయం కింద వారికి 2000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. బిఎల్ఎఫ్ కార్యనిర్వాక సభ్యుడు డాక్టర్ తాటి మల్లేష్ మాట్లాడుతూ ఈ సాయం వారికి సరిపోదు.కనుక దాతలు మానవత్వంతో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని.కనుక దాతలు మీకు తోచినంత సాయం విరాళాల రూపంలో వారికి అందించాలని విజ్ఞప్తి చేశారు.సాయం చేయదలచిన దాతలు:తల్లి ఫోన్ నెంబర్ 7036265096.ఫోన్ పే,గూగుల్ పే నెంబర్ (విజయ్ పేషెంట్ యొక్క స్నేహితుడు)6301968509. సంప్రదించవలసిందిగా కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం09నవంబర్2025

## ఘనంగా లాల్ కృష్ణ ఆద్వాని జన్మదిన వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ శాక ఆధ్వర్యంలో కేక్ కోసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరిని,బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి 2 పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని, ఆనాడు దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని బీజేపీ నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడిందని, దేశ రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర వేసుకుందని వారు కొనియాడారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, హెూంశాఖ మంత్రిగా అద్వాని కీలక బాధ్యతల్లో పనిచేసి దేశానికి ఎనలేని కీర్తి తెచ్చే విధంగా పనిచేశారని, వాజ్ పాయ్, అద్వాని ముందు చూపుతో ప్రోక్రాన్ లో విజయవంతంగా అను పరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. 1983 బీజేపీ పార్టీ అనే మొక్కను వాజ్ పాయ్, అద్వాని నాయకత్వంలో నాటితే అది వృక్షమై దేశానికి మంచి ఫలాలు అందిస్తుందని సంపత్ రావు కితాబిచ్చారు. వాజ్ పాయ్, అద్వాని ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచానికి విశ్వగురు కాబోతుందని బీజేపీ నాయకులు జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ఆధ్వాని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,బీజేపీ నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్ మైస భాగ్య, ఆకుల పోచయ్య,ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్ సిరియాల విజయ్, సుర రమేష్,మహ్మద్ లల్లు, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక తరిగొప్పుల మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షుడు పందుగ కనకయ్య అధ్యక్షతన బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగల బోయిన యాదగిరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బృంగి శివకుమార్ , ఎస్టీ సెల్ మాజీ చైర్మన్ మూడవత్ సంపత్ నాయ క్ మండల మాజీ అధ్యక్షులు చిలువేరు సంపత్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుంకరి యాదగిరి యాదవ్ వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆపన్నాహస్తం



ప్రజాగొంతూక న్యూస్ //సిద్ధిపేట జిల్లా 08నవంబర్ సిద్ధిపేట జిల్లా భూంపల్లి మండల కేద్రంలో, కాంగ్రెస్ మోతే గ్రామ నాయకులు నీల రాజు,దుంపగడ్డ కుమార్ ఆధ్వర్యంలో మోతే లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందచేశారు కార్యక్రమంలొ బైండ్ల మధు, మడ్డి అంజగౌడ్, గుంటి నర్సింగరావు, తొంట యాదగిరి, అన్నమైన ఎల్లం పలువురు పాల్గొన్నారు



## సామాజిక ఉద్యమకారుడు చోళ్ళేటి భాస్కరా చారికి గౌరవ డాక్టరేట్

ప్రజా గొంతుక నవంబర్ 8 డివిజన్ ప్రతినిధి సురేందర్ శ్రీ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండదేవరకొండ పట్టణానికి చెందిన చొల్లేటి భాస్కరాచారి గత 40 సంవత్సరాలుగా వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందించినందుకు గాను వారి కృషికి %ూూ×ూ ×చీజు=చీూ×ాచీూూ జఖూఖ=జు =జూజూూ=జ౧ ఖచీ×ఎజు=ూ×్ ఱ ూూ×ూ ఎజుణ×జ ×చీజు=చీూ×ాచీూూ జఖూఖ=జు ఱ =జూజూూ=జ౧ ్రూూూ=ున్ ూజూణజువీ% వారు సంయుకంగా నిర్వహించిన సదస్సులో కొంతమంది సమాజ సేవ చేసినటువంటి ఉద్యమకారులను గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్ హైదరాబాద్ కళాభారతి లో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టరేట్ ఫుఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ , కోఆర్డినేటర్ చెన్నారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.నా సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ఇంకా మరింత ఉత్సాహంతో ప్రజలకు అందుబాటులో అన్ని విధాల సేవలు అందిస్తానని తెలిపారు,ఈ అవార్డు అందుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందని సమాజ బాధ్యతగా తాను చేసింది కొంచమేనని తన చివరి శ్వాస వరకు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ దైవం తనకు ఇవ్వాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.ఈ గౌరవ డాక్టరేట్ శ్రీమతి చోళ్ళేటి అనురాధకలిసి తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని సింగరేణి హాస్పిటల్‌లోరోగులకుపండ్లుపంపిణీ





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా గత రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు తెలంగాణని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళు న్నాయని, క్యాతనల్లి మున్సిపాలిటీని చెన్నూర్ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో డ్రైన్స్, సీసీ రోడ్స్ పనులను ప్రారంభించామని రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని గత పది సంవత్సరాల్లో కేసీఆర్ హయాంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కి చేసింది ఏమిలేదని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్ సాయి, బోనగిరి రవీందర్, మొకినపెళ్ళి రామకృష్ణ, గోపు రాజం క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జంగం కళ, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్,మెట్ట సుధాకర్, గోపు రాజం,లాడెన్,నీలం శ్రీనివాస్ గౌడ్,మారేపల్లి రాజయ్య, గోపతి బానేష్,బత్తుల వేణు,కుర్మ సురేందర్,నక్క శ్రీను,కుదిరే రామస్వామీ,సరేష్,బత్తుల శ్రీను,కనుక్కుట్ల కనకయ్య, మహిళ నాయకురాళ్లు శారదా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

ఆపద్బాంధవంగా నిలిచిన మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్షాద్‌నగర్, నవంబర్ 8 (మన సాక్షి గొంతుక):కేశంపేట మండలం గండికోట గ్రామానికి చెందిన జంగమ్మ అనారోగ్యంతో బాధపడి శనివారం రాత్రి 7 గంటల సమయంలో కన్నుమూశారు. జంగమ్మ మరణ వార్త తెలిసిన వెంటనే షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆపద్బాంధవంగా రూ.5,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడుతూ "ప్రజలతోపాటు ఉండటం, కష్టసమయంలో ఆదుకోవడం మా నాయకత్వం, మా పార్టీ ధ్యేయం. కుటుంబం ధైర్యంగా ఉండాలి. ఎల్లప్పుడూ మీకు మేము తోడుగానే ఉంటాం" అని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్, కృష్ణయ్య, మంగలి భాస్కర్, మంగళ శీను, జంగయ్య, గొడుగు చిన్న రాములు, కోల గోపాల్, సప్పిడి గుమ్మడయ్య, గండికోట మహేష్, గండికోట రవి, గండికోట సైదులు, గండికోట సాయిబాబా, గండికోట శివ, రామకృష్ణ, గండికోట యాదయ్య తదితరులు



## సామాజిక ఉద్యమకారుడు చోళ్లేటి భాస్కరాచారికి గౌరవ డాక్టరేట్

ప్రజా సేవకు గుర్తింపు కళాభారతిలో ఘన సత్కారందేవరకొండ, నవంబర్ 8 (ప్రజా గొంతుక %–% డివిజన్ ప్రతినిధి సురేందర్ శ్రీ వెంకటేశ్వర్లు):దేవరకొండ పట్టణానికి చెందిన చోళ్లేటి భాస్కరాచారి గత నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోసం వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తూ వచ్చారు. సమాజానికి అంకిత భావంతో చేసిన సేవల్ని గుర్తిస్తూ ఏషియా సాంస్కృతిక పరిశోధనా విశ్వవిద్యాలయం, వేద స్ఫూర్తి అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.హైదరాబాద్ కళాభారతి వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో, గౌరవ డాక్టరేట్‌ను ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ మరియు కోఆర్డినేటర్ చెన్నారెడ్డి చేతుల మీదుగా భాస్కరాచారి అందుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు.తర్వాత మాట్లాడిన చోళ్లేటి భాస్కరాచారి మాట్లాడుతూ,"నా సేవలను గుర్తించి ఇచ్చిన ఈ గౌరవానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. సమాజ బాధ్యతగా నేను చేసినది కొంత మాత్రమే. నా చివరి శ్వాస వరకు ప్రజల కోసం సేవ చేసే శక్తి దేవుడు ఇప్పించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ సందర్భంగా ఆయనతో కలిసి శ్రీమతి చోళ్లేటి అనురాధ కూడా గౌరవాన్ని స్వీకరించగా, అది తనకు మరింత ఆనందం కలిగించిందని తెలిపారు.

## రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ పూసల కలకలం





లింగంధనలో సంచలనం %–% పేదల నోరూరించే అన్నంలో నాణ్యత నాశనం షాద్‌నగర్, నవంబర్ 8 (ప్రజా గొంతుక):కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ సమయంలో పెద్ద ఎత్తున అక్రమాలు, నిర్లక్ష్యం బట్టబయలైంది. ప్రజలకు ఇవ్వాల్సిన బియ్యంలో ప్లాస్టిక్ పూసలు, మెరుపు చెంకీలు, తలంబ్రాల పచ్చని బియ్యం కలిసివుండటంతో గ్రామంలో భారీ కలకలం రేగింది.శనివారం గ్రామంలో బియ్యం పంపిణీ జరుగుతుండగా, ఒకటి కాదు, నలుగు బస్తాల్లో ఇదే పరిస్థితి ఉండటం గ్రామస్తులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది."పేదల కడుపుకి వెళ్లే అన్నం కూడా ఇలా నాణ్యత లేకుండా ఇస్తారా..? ఇది పేదల్ని అవమానపరచడమే కాదా..?" అని ప్రజలు మండిపడ్డారు.'నాణ్యతపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా తేలింది'ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ"రేషన్ బియ్యంలో ఇలాంటి వస్తువులు కలిసివస్తుండటం ప్రభుత్వం సరఫరా వ్యవస్థ పూర్తిగా పాడైందని స్పష్టం చేస్తోంది. ఇదే పరిస్థితి తొమ్మిదిరేకుల గ్రామంలో కూడా ఉన్నట్లు సమాచారం. పేదలకిచ్చే బియ్యం కూడా పాడు అయితే ప్రభుత్వం ఎందుకు?" అని ప్రశ్నించారు.గ్రామస్తులు వెంటనే తహసిల్దార్ రాజేందర్ రెడ్డికి సమాచారం అందించగా, ఆయన స్పందిస్తూ"ఈ బియ్యాన్ని వెంటనే వాపస్ పంపించి, మంచి నాణ్యమైన బియ్యం తెప్పిస్తాం. విషయం పై పరిశీలన చేస్తాం" అని చెప్పినట్లు తెలుస్తోంది.అయితే గ్రామస్తులు స్పష్టంగా హెచ్చరిస్తూ"ఈ నిర్లక్ష్యానికి కారణమైన ఉన్నతాధికారులు, సరఫరా విభాగం సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## క్యాతనపల్లి మున్సిపాలిటీ 22వ వార్డు హనుమాన్ నగర్లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శనివారం. మున్సిపల్ జనరల్ ఫండ్ రెండు లక్షల రూపాయల నిధులతో హనుమాన్ నగర్ లో 50 మీటర్ల పొడవు గల సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, పుల్లూరి కళ్యాణ్, ఎర్రబెల్లి రాజేష్, కుర్మ సురేందర్, స్థానిక కాలనీవాసులతో కలిసి ప్రారంభించినారు. త్వరలోనే సిసి రోడ్డు పనులను పూర్తిగా కంప్లీట్ చేస్తామని, రానున్న రోజుల్లో టెంపుల్ ప్రహరీ నిర్మాణం గురించి ఎంపీ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు.



## డికె. సత్య రెడ్డి గారికి ఘనంగా నివాళులు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 8( ప్రజా గొంతుక): గద్వాల పట్టణంలోని ఎస్ వి. ఈవెంట్ హాల్ దగ్గర మాజీ శాసన సభ్యులు డికె. భరత సింహ రెడ్డి గారి తండ్రి డికె.సత్య రెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ రోజు వారీ సమాధి వద్ద పులమాల వేసి మరియు పాత బస్టాండ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పులా మాల వేసి నివాళులు అర్పించిన డికె. భరత సింహ రెడ్డి గారు మరియు బిజెపి నాయకులు.

## మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల శనివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ మాట్లాడుతూ ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంద్రవెల్లి లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఒక నమ్మకాన్ని కల్పించిందని , తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ ఒకేసారి మాఫీ చెయ్యడం జరిగిందని అదేవిధంగా భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి సారి కుల గణన నిర్వహించడం జరిగింది తద్వారా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం ప్రయత్నం చేయడం జరిగింది, మొట్ట మొదటిసారిగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని అలాగే విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సాదించడం జరిగింది. గ్రూప్ 1 , గ్రూప్ 2 నిర్వహించి ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరిగింది, అదేవిధంగా మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు గారి కోరిక మేరకు మంచిర్యాల అభివృద్ధికి అనేక నిధులుకూడా కేటాయించడం జరిగింది ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పాతర్లపాడులో సిపిఎం నాయకుడు సామినేని రామారావు సంస్మరణ సభ





ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీనియర్ నాయకులు సామినేని రామారావు సంస్మరణ సభ ను పార్టీ తరఫున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సభలో పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ...సిపిఎం పోలేట్ బ్యూరో సభ్యుడు బి. వి రాఘవలు మాట్లాడుతూరాజకీయ దురుద్దేశ్యంతో కామ్రేడ్ రామారావు ను హతమార్చారు అని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడమే ఈ హత్య ఉద్దేశ్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు.సామినేని రామారావు త్యాగం కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయం అని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున సంతాప తెలియజేస్తున్నాం అని అన్నారు అలాగేజిల్లాలో ముఖ్యమైన మంత్రులే రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసులో పురోగతి లేదు దీనికి కారణం ఎవరని ఈ సందర్భంగా నిలదీశారు.అలాంటి దద్దమ్మలు పాలిస్తున్నారు అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులే హత్య చేశారు %ా%కాదని వారు నిరూపించు కోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ప్రకటనలతో సంతృప్తి ఉండదు పనిచేసి చూపించాలని ఈ సందర్భంగా సూచించారు.దోషులను పట్టుకొని చట్టం ముందు ఉంచితే సంతృప్తి చెందుతాం అని తెలిపారు.ప్రాణం త్యాగం కమ్యూనిస్టు లకు కొత్త కాదు అని సందర్భంగా తెలియజేశారు.నిష్పాక్షికంగా విచారణ జరిపి నేరస్థులను వెంటనే పట్టుకోవాలని ఈ సందర్భంగా కోరారు.హత్య వెనుక కుట్రలను వెలికితీయాలని పార్టీ ఈ సందర్భంగా డిమాండ్ చేసింది.ఖమ్మం జిల్లాలో సిపిఎం ఉద్యమాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నంలో భాగమే సామినేని రామారావు హత్య అని అన్నారు.కార్మిక%-%రైతు ఉద్యమం ఆగదు, రామారావు ఆశయాలు ముందుకు సాగుతాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు.కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూరాజకీయకుట్రలో భాగమే రామారావు హత్య అని దీనిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు.కమ్యూనిస్టుల బలం ఓట్లు, సీట్లలలో లేదు ప్రజా ఉద్యమం లో ఉంది అని సందర్భంగా తెలియజేశారు.రాష్ట్రంలో కీలక నాయకులు ఒకరిపై ఒకరు విమర్శించించుకుంటు కాలం గడుపుతున్నారు అని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఇలాంటి హత్యల కుట్రలను ఎన్నో తిప్పికోట్టాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుంది అని తెలియజేశారు.బీజేపీ మతాల మధ్య చిచ్చుపెడుతుంది అని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ మాట్లాడుతూహంతకుల మీద ఎందుకు విచారణ జరగడం లేదు అని ప్రశ్నించారు.రాజకీయ హత్య అంటే అరెస్ట్ చేస్తామని పోలీస్ కమిషనర్ బెదిరిస్తున్నాడు ఇది తప్పు అని ఈ సందర్భంగా తెలియజేశారు.పోలీస్ కమిషనర్ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరాలి అని సూచించారు.అధికారం ఉందికదా అని హత్యలు చేస్తే కుదరదు అని అన్నారు.అధికారం లేకపోయినా పోరాడతాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రజావ్యతిరేక విధానాలు జరిగితే ఉద్యమిస్తాం అని తెలియజేశారు.సిపిఎం బలం గా ఉన్న ఖమ్మం జిల్లాలో పార్టీ అణిచివేయాలని చూస్తే ఊరుకోము అని అన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంత్ రావు మాట్లాడుతూపోలీస్ యంత్రాంగం వెంటనే దోషులను పట్టుకొని శిక్షించాలని సీపీఎం డిమాండ్ చేసింది.కామ్రేడ్ సామినేని రామారావుకు విప్లవ జోహార్లు.ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు కామ్రేడ్ రామారావు పేదల సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి రామారావు అని కొనియాడారు.రైతాంగ సమస్యలపై లోతైన అవగాహన కలిగిన ప్రజానాయకుడు సామినేని రామారావు అని ఉన్నారు.ఖమ్మం జిల్లా రాజకీయాల్లో రామారావు పాత్ర మరపురానిది అని గుర్తు చేశారు.రాజకీయ శత్రుత్వంతో రామారావును కిరాతకంగా హతమార్చారు.కమ్యూనిస్టు ఉద్యమం ఈ జిల్లాలో మరింత బలపడుతుంది అని అన్నారు.నిష్పాక్షిక విచారణ జరిపి నిజానిజాలు వెలికి తీయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు న్యాయం కోసం కమ్యూనిస్టు ఉద్యమం నిరంతరం కొనసాగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వివో ఏ లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి


ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: ఐకెపి వివో ఏ ఉద్యోగులకు ప్రభుత్వం ఇస్తానన్న 20 వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వివో ఎ ల యూనియన్ మండల కార్యదర్శి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ఐకెపి వివో ఏ కుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ వివోఏలుగా పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నదని విమర్శించారు. ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని నెలల తరబడి పెండింగ్ పెడితే మా కుటుంబాన్ని ఏ విధంగా పోషించుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా ఈ సమావేశంలో వివోఏ ల దుమ్ముగూడెం మండల మహాసభ అధ్యక్షులు కురుసం కుమారి కార్యదర్శి కనుకు నాగరాజు కోశాధికారి కుంజా రాజేశ్వరి మొత్తం 16 మందితో కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విలసాగర్, కృష్ణవేణి, రామిశెట్టి వెంకట లక్ష్మి, జోగారావు, మంగవేణి, సడాలు కమల, నరేంద్ర చారి, కణితి వెంకట్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజా గొంతుక నవంబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బు గూడెం గ్రామ శివారు.అడవి ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ్ సింహ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులు పట్టు పడ్డారు.వారి దగ్గర 4 సెల్ ఫోన్లు 2500/- నగదు స్వాధీనం చేసుకొని ,సెల్ ఫోన్లు నగదును సీజ్ చేయడం జరిగింది.అసాంఘిక జూద క్రీడలను ఉపేక్షించేది లేదని అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ్ సింహ రెడ్డి వివరాలు వెల్లడించారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:08::మద్దూరు,న్యూస్::తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రధాన చౌరస్త వద్ద మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం ఆధ్వర్యంలో శనివారం జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డిసుదర్శన్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు మాజీ కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్ , బొమ్మగాని శివయ్య గౌడ్, రామడుగు బాలరాజు, దాసరి పద్మా రెడ్డి, మద్దూరు మహిళా సంఘం అధ్యక్షురాలు గుండగోని లలిత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేస్తూ టపాసులు పేలుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా మండల అధ్యక్షుడు మేక మల్లేశం మాట్లాడుతు, అనునిత్యం ప్రజలకోసం ప్రజాసేవలో నిమగ్నమవుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఈ తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు మరొక ఇరవై సంవత్సరాలు సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డికి బలం సంకల్పం కల్పించాలని ప్రార్థించారు. ప్రజలలో మమేకమై ప్రజల కష్టాలను తెలుసుకుని వారి కొరకై ప్రతి ఇంటి గడపగడపకు సంక్షేమ పథకాలు అందజేసిన మహానుభావుడు ఎనుముల రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల దీవెనలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మహమ్మద్ షౌకత్ బాయ్, మండల యూత్ అధ్యక్షులు బియ్య మహేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రబచ్చలు శ్రీకాంత్, మండల బీసీసీఎల్ ప్రెసిడెంట్ సత్యనారాయణ గౌడ్, పాక్స్ డైరెక్టర్ బాలయ్య, మండల కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, యూత్ టౌన్ అధ్యక్షులు నిరటి కిషోర్, పుల్లూరి రాజు, బొంగురం శేఖర్ రెడ్డి, ఏలూరి బాలయ్య, పాకాల ప్రవీణ్, బత్తిని రమేష్, గుల్ల రాజు, కర్రెల రఘునందన్ రెడ్డి, బూరుగు రాజు గౌడ్, ఒగ్గు రమేష్, రాంబాబు, మహమ్మద్ ఫజిల్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి గ్రామంలో సిద్ధి వరి రకం లో క్షేత్ర దినోత్సవం



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావుగ్రామ గ్రామంలో నాణ్యమైన విత్తనం (క్యూ ఎస్ ఇ వి)లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామం రైతు ఐలూరి. కోటిరెడ్డి గారు వరంగల్ 44 ( సిద్ధి) రకం వరి సాగు చేపట్టడం జరిగింది. ఈ రకం చౌడును మరియు ఉల్లికోడును తట్టుకొనే సన్నగింజ రకం. అన్నం మంచి నాణ్యత కలిగి వానా కాలం సాగుకు అనుకూలమైన రకం. ఈ రకం వరిని సాగు చేస్తున్నందుకు రైతు హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే వానాకాలంలో ఇతర రైతులకు కూడా విత్తనాలు పంపిణీ చేసి గ్రామంలో పెద్ద ఎత్తున ఈ రకం సాగయి విధంగా రైతులు సన్నద్ధం అవుతున్నారని రైతు తెలియజేశారు. ఈ క్షేత్ర దినోత్సవం కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా. జె . హేమంత్ కుమార్ గారు, కె వి కే, వైరా శాస్త్రవేత్తలు డా. %ఎ%. చైతన్య మరియు డా.టి.పావని వివిధ గ్రామాల నుండి వచ్చిన అభ్యుదయ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం09నవంబర్2025



# మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కేక్ కటింగ్ %-% నేతలు, కార్యకర్తలు హర్షంరాజేంద్రనగర్, నవంబర్ 8 (ప్రజా గొంతుక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నివాసంలో మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేయగా, ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని అభిలషించారు. కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు సీఎం ఫోటోకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టి. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, పి. శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మసున వెంకటేష్, గట్టయ్య, బొల్లా వెంకటేష్, ఓం ప్రకాష్, కొండల్, కాశిగారి యాదగిరి, లక్ష్మారెడ్డి, సుధాకర్, అనిల్, కృష్ణ, సాయి రెడ్డి, పూల వెంకటేష్, ఉదయ్, ఎల్లప్ప, జగదీష్, స్వామి గౌడ్, బండారి యాదగిరి, నరసింహ యాదవ్, రవీందర్ ముదిరాజ్, రాజిరెడ్డి, శ్రీశైలం, మతిన్, శాకత్, హర్షద్, శరణమ్మ, వజ్రమ్మ, శాంత, మణెమ్మ, పుష్పమ్మ, సుగుణ, గంగ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి బహుమతులు
## అందుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) రాజేంద్రనగర్, హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2025 లో జెడ్పీహెచ్ఎస్ లింగోజీగూడెం పదవ తరగతి విద్యార్థి కె వైష్ణవి. విజువల్ ఆర్ట్స్ 3డి లో కన్సోలేషన్ బహుమతి పొందారు. ఈ పోటీలో రాష్ట్రస్థాయి లో 31 జిల్లాల నుండి 31మంది విద్యార్థులు హాజరయ్యారు. బాలికల చదువు,రక్షణ అంశాలపై మట్టితో తయారు చేసిన ప్రతిమ కు అక్కడి అధికారుల ప్రశంశలు లభించాయి. విద్యార్థి కే.వైష్ణవికి గైడ్ టీచర్ గా బయో సైన్స్ ఉపాధ్యాయులు వి అరుణ వ్యవహారించారు. ప్రధానోపాధ్యాయులు కురాళ్ల శ్రీనివాస్ ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో కన్సోలేషన్ బహుమతి లభించినందుకు విద్యార్థి కే వైష్ణవి ఆనందం వ్యక్తం చేశారు.

# న్యాయవాది గా హైకోర్టు లో పట్టా పత్రం అందుకున్న గట్టు మొగలయ్య ముదిరాజ్



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్ ) యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామస్తులైన గట్టు యాదయ్య, యాదమ్మ కుమారుడైన గట్టు మొగలయ్య ముదిరాజ్ శనివారం రోజున హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ లోని స్టేట్ బార్ కౌన్సిల్ అధికారుల ద్వారా న్యాయవాది ఎన్రోల్మెంట్ పత్రం,గుర్తింపు కార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గట్టు మొగలయ్య మాట్లాడుతూ మా వద్దకు ప్రజల నుంచి వచ్చిన చట్టబద్ధమైన సమస్యలను న్యాయవాదిగా సత్వర న్యాయం అందించడానికి కృషి చేస్తానని ,నాకు లా పట్టా పొందడానికి సహకరించిన నా తల్లిదండ్రులకు,బంధువులకు, మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని కరపత్రం విడుదల చేసిన చిలకల శ్రీనివాస్ యాదవ్



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) బహుజన నాయకుడు బీసీ జాక్ స్టేట్ కో కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ తో ఎస్సి,ఎస్టి,బీసీ జాక్ నాయకుడు ఉదరి మహేశ్ మహారాజ్ కలిసి విద్యా హక్కు చట్టాన్ని బలపరచాలని ,స్కాలర్షిప్ విడుదల గురించి కర పత్రమును స్థానిక చౌటుప్పల్ మండల కేంద్రంలో విద్యార్థుల సమక్షములో విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భముగా చిలుకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల చదువుల పై సరైన ఆసక్తి చూపటము లేధని భారముగా బావించకుండా భాద్యత వ్యవహరించాలనీ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ లను విడుదలా చేయకుండ అడ్మిషన్స్ క్లోజ్ అయిన తరువాత వసతులు లేవు అని ప్రైవేట్ కాలేజ్ ల పై తనికీలూ చెపటడము సరికాదని ,ఈ కనుంచీ కార్పొరేట్ సంస్థలకు అనుమతులు ఆపి భీధ సంబంధించిన విద్యార్థులు అనుకులముగా ఉన్నా బడ్జెట్ పాఠశాలలను కాపాడాలనీ నీయోజక వర్గము లో ధాదాపు 26 గ్రామాలు పైగా వున్నవి అని చౌటుప్ప లో మండలములో 3 లక్షల జనభా వున్న గాని విద్యాధులు పై చదువులకు డిగ్రీ కళాశాల లేధని మోడల్ కళాశాల, స్కూల్ దూరంగా నిర్మించటం మూలాన విద్యార్థులకు బస్సు సౌకార్యము ఇబ్బందిగా ఉందనీ వెంటనే మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులకు అనుకులము గా బస్ స్టాప్ ఉండాలనీ, డిగ్రీలు, పీజీ లు పూర్తి చేసుకొని ఉద్యోగాలు లేక విద్యార్థులు వలస పోతున్నారని వారికి స్థానిక కంపెనీ లలో ఉద్యోగం కలిపించే విధముగా ఎమ్మెల్యే, చొరవ తీసుకోవాలని ఇక్కడ సాఫ్ట్‌వేర్ స్టార్టప్ కేంద్రాలను ఏర్పటు చేయాలాని , ఐఏఎస్,ఐపిఎస్ గ్రూప్ ఉద్యోగాలకు అనుకులముగ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్ సౌకర్యాలు, లైబ్రరీ లాంటి మెరుగైన వసతులు కల్పించాలని ,బాలలు విద్యకు ధురముగా ఉండి కార్మికులుగా మారకుండా ప్రాధామిక స్థాయి ఉపాధ్యాయులు చోరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు రాజేష్ ప్రజా గొంతుక నవంబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల గిరిజన బాలుర వసతి గృహంలో నిర్వహించిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల లో పాల్గొన్న ములకలపల్లి కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్. ఈ సందర్భంగా చిన్నారుల చేత కేకు కత్తిరించి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసివారు. అనంతరం మాట్లాడుతూ. గిరిజన దళిత బడుగు బలహీన మైనారిటీ వర్గాల తరపున కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి ప్రజా పాలన అందిస్తున్న తొలి తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ పై ప్రత్యేకమైన శ్రద్ధతో సీఎం డైట్ చార్జీలు పెంచి విద్యార్థుల కు బాసటగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయ సాధన కొనసాగిస్తూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. నియోజకవర్గంలోని విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారినాయకత్వంలో ఆశ్వారావుపేట నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ గా మారనుందని వారు అన్నారు. వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మేకల రాజేష్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల కార్యదర్శి మిరియాల అవినాష్ యువజన కాంగ్రెస్ మండల నాయకులు ముదిగొండ శివ వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# గల్ఫ్ లో ఉన్న నా భర్తను ఇంటికి తప్పించండి




జగిత్యాల జిల్లా నవంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామంలో నివసిస్తున్న బెక్కం శ్రీనివాస్ ఉన్న ఊరిలో ఉపాధి కరువై పొట్ట కూటి కోసం విదేశానికి వెళ్లి అక్కడే ఇరుక్కుపోయిన తన భర్తను ఇంటికి రప్పించండి అని బాధిత మహిళ శనివారం రోజున హైదరాబాద్‌లోని ప్రవాసీ ప్రజావాణిలో ఎన్నారై కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మండలంలోని బతికేపల్లి గ్రామానికి చెందిన బెక్కం శ్రీను ఉపాధి కోసం 2019లో లేబర్ వీసా మీద సౌదీ అరేబియా దేశానికి వెళ్లగా సదరు కంపెనీ వారు సరిగా జీతం ఇవ్వకపోవడంతో కంపెనీ నుండి బయటకు వచ్చి కల్లీవెళ్ళి అయి అక్కడే ఇరుక్కుపోయాడు. అక్కడ ఉపాధి లేక చేతిలో డబ్బులు లేక నానా కష్టాలు పడుతున్నారని ఇంటి వద్ద నుండే డబ్బులు పంపిస్తున్నామని కూలి చేసుకుంటేనే బతుకు సాగే తమకు నెలా నెలా డబ్బులు పంపించే ఆర్థిక స్థోమత లేదని, సౌదీ అరేబియాలో ఇరుక్కుపోయిన తన భర్తను ఇండియాకి రప్పించాలని తన ఇద్దరు కూతుళ్లు, ఒక బాబుతో కలిసి గ్రామానికి చెందిన చింతకింది రఘు అనే యువకుడు సాయంతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవతో శనివారం రోజున ప్రవాసి ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఇట్టి సమస్యను సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డా. చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా శ్రీనును స్వదేశానికి తిరిగి రప్పించేందుకు కృషి చేస్తామని మంద భీమ్ రెడ్డి తెలిపారని బాధిత మహిళ బెక్కం అనిత తెలిపారు.


# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






కాజీపేట మండలం, నవంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని వర్ధన్నపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. గౌరవనీయులు వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కే.ఆర్. నాగరాజ్ ఆదేశాల మేరకు, గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, 64వ డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శనివారం శ్రీ స్వయంభు మెట్టు రామలింగేశ్వర స్వామి శివాలయం మరియు రామాలయంలో సీఎం రేవంత్ రెడ్డి పేరు మీద అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని, రాష్ట్రాన్ని మరిన్ని సంవత్సరాలు నడిపించాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. తర్వాత మడికొండ చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో కాజీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సారం పెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్, ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ బిల్లా రవీందర్, రామాలయ చైర్మన్ పల్లపు అర్జున్, 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ అభ్యర్థి వస్కుల శంకర్, 44వ డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, జిల్లా నాయకులు గుర్రం జ్యోతి అమర్నాథ్, మహిళా నాయకురాలు బైరి రజిని వేణు, ఓబిసి వైస్ చైర్మన్ నార్లగిరి కుమార్ స్వామి, గ్రామ అధ్యక్షుడు దువ్వ విజయ్, మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రేవంత్ రెడ్డి జన్మదినాన్ని విజయవంతంగా జరిపారు.

## వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా
# సంకష్టహర చతుర్థి పూజలు





ముఖ్య అతిథిగా షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ %-% అన్నదానం నిర్వహణ షాద్‌నగర్, నవంబర్ 8 (ప్రజా గొంతుక) కార్తీకమాసం సందర్భంగా వినాయక గంజ్ గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో గణపతి స్వామికి పూజ, అర్చన, అభిషేకాలు నిర్విహించగా, అనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవాలయాన్ని నింపేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ హాజరై దేవాలయ ఆలయ కార్యక్రమాలను ప్రశంసించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ పూజలను సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గజవాడ నరసింహులు, టిఆర్ఎస్ నాయకుడు నందకిషోర్, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఒగు కిషోర్, అమరలింగేశ్వర ప్రవీణ్, బిక్కు మల్ల శ్రీనివాస్ దంపతులు, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు, ఆగిర్ కృష్ణయ్య దంపతులు, పోకల శేఖర్ దంపతులు, వెంకట్ రెడ్డి (రెవెన్యూ ఇన్స్పెక్టర్), శ్రీధర్, భరత్, మహావీర్, మనోహర్, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, వెంకటేష్ గుప్తా, తాడిశెట్టి ప్రకాష్, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని తదితరులు సేవలు అందించారు. పూజా కార్యక్రమాన్ని ఆలయ పూజారులు పండిట్ రాజన్ శాస్త్రి, విష్ణు శాస్త్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల భక్తి, సేవా కార్యక్రమాలతో దేవాలయ పరిసరాలు పవిత్రంగా మారాయి.




# లైన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం

స్టార్చ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండల కేంద్రంలో ప్రజా గొంతుక నవంబర్ 8 : మండల పరిధిలో గల సాయిబాబా దేవాలయం నందు లైన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో, డాక్టర్ జి.రవిచంద్ర లయన్ కంటి ఆసుపత్రి వైరా పర్యవేక్షణలో ఈరోజు ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ మాట్లాడుతూ శనివారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని, మండలంలో మేము మరికొన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉదయం సమయంలో సుమారు వందమందికి టిఫిన్ అందిస్తున్నామని, మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల సత్య ప్రకాష్, ప్రోగ్రాం చైర్మన్ నంబూరి వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ, లైన్స్ క్లబ్ కమిటీ సభ్యులు చిరునాగుల ఉపేందర్ రావు ( శ్రీ వశిష్ట కాలేజ్ హైదరాబాద్), డాక్టర్ సమ్మయ్య, బాబురావు, బి సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు.. ప్రభాకర్

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..
ఎనుముల తలంపుగా ఎదిగిన
మహబూబ్నగర్ మట్టిన కుదిరిన
ప్రత్యర్థులకు గిట్టని దారికి ఒదిగిన
రాజకీయం రణరంగమని కదిలిన
రాజకీయ వేత్తలకు వేత్త వై నిలిచిన
రాజీలేని ప్రయాణం రాజుకై సాగిన
రవ్వంత బేషజాలే లేని అందరివాడిగా
మొక్కుకున్న దక్కని స్థానానికి
మొక్కుబడిగా కౌన్సిలర్గా పాకిన
ఆర్ అండ్ గ్రేటం అంత ఎత్తుగా అందడానికి
అంది వచ్చిన కూటమిలో కొలువు కానీక
పూర్తిస్థాయి పరిచయం పరిణవిల్లనీకా
పార్టీల ప్రేలాపనలు పంచన తీరనిక
తీరగాని స్థానం లేదు తీరకమార్గానికి
కొండారెడ్డిపల్లి కవ్వింపుల గోలలు
కసిధీర నింపుకున్న దుందుభి అలలు
ధీరత్వం నింపుకున్న ఔదార్యం లీలలు
గెలుపుల గేటు మూలాలకు మేళాలు
మోగించిన నల్లమల్ల అరణ్యం నిలయాలు
ముఖ్యమంత్రి పీఠానికి బలమైన అడుగులు
కుటుంబ నేపథ్యం కల్పించిన కలలు ం
భావం ఏదైనా భరిగిసిన శత్రుత్వం
బేరానికి బరువుగాక బలీయమైన
వ్యక్తిత్వం పెంచుకొనిక పేర్చిన మకుటం
కాసుల కేసుతో కవ్వింపులకు లోనై
రాష్ట్ర నాయకత్వం నిలిపిన అధ్యక్షుడవై
మాటల మాంత్రికుడు ఆవల ఆలోచనలకై
అనుక్షణం కలియతిరిగీ వేసిన బాణాలే
పాలనా పరిపాలనా పగ్గాలు చేపట్టినాక
పరిచయం లేని వ్యవస్థలను ఆలింగణం చేసుకొని
అనునిత్యం ప్రజల మమేకమై పరిస్థితులను అంచనా వేయడం
ఎనుములవారికి అనునిత్యం ఎరుకైన సంఘటనే
రాష్ట్ర ప్రజల జన్మదిన శుభాకాంక్షలు తెలుపుట
మూకుమ్మడి పౌరుల శుభాకాంక్షలు జన్మదిన శుభాకాంక్షలు
మా ముఖ్యమంత్రి కి మనసారా!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



# దూల్మిట్ట మండల కేంద్రంలో రాష్ట్ర

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:08::మద్దూరు,న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు దూల్మిట్ట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల సాయిలు గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో మండల ఉపాధ్యక్షులు బూర గంగాధర్, మంద శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్, మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి లక్ష్మి రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అరె సాయిలు , మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీ, దూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్పాల అనిల్ గౌడ్, కుటీగల్ గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల హరిభూషణ్, దూల్మిట్ట ప్రధాన కార్యదర్శి తూసలాపురం రాజు, దోర్నాల ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు, దూలిమిట్ట కాంగ్రెస్ నాయకులు కనక రాములు, చిన్నోజు రాజు, చిన్నోజ్ బ్రహ్మ చారి, నాచగోని చందు, నాచగోని మహేష్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మరియు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల సాయిల్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమమే తన ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నిండు నూరేళు చల్లగా ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని, కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# లో మెరిసిన బాల భారతి విద్యాలయం విద్యార్థులు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు భారతదేశవ్యాప్తంగా జరిగిన రీడ్ ఇండియా సెలబ్రేషన్ లో బాలభారతి విద్యాలయం విద్యార్థులు 8 మంది అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా సుమారు 20 రాష్ట్రాల నుండి లక్ష మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా 91 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారు .అందులో తెలంగాణ నుండి 15 మంది విద్యార్థులు ఎంపిక కాగా, వారిలో బాలభారతి విద్యార్థిని విద్యార్థులు 8 మంది ఉండడం గమనార్హం. ఇది పోటీ కాదు కానీ పిల్లల్ని చదివించడంలో జిజ్ఞాసను పెంపొందించే ఒక గొప్ప వేదిక. రీడ్ ఇండియా సెలబ్రేషన్స్ వ్యవస్థాపకులు రఘురాం అనంతోజ్ గారు పిల్లల్లో పఠనాసక్తి పెంచి ,నాలెడ్జ్ సొసైటీ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛందంగా గత పది సంవత్సరాల నుంచి దేశవ్యాప్తంగా ఆన్లైన్లో ఈ ప్రోగ్రాం మూడు కేటగిరీలలో నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు %ణ%.ఉజ్వల, %ఖ%.వైష్ణవి ,%ూఖ% .జవేరియా, %=% .శైలజ, %ూఖ% .సమీహా నాహిద్, %ఖ% .హితేష్, %ఖ%. వేదర్యన్, %+% ప్రణవి లను మండల విద్యాశాఖ అధికారి ఎన్ .దామోదర్ ప్రసాద్ గారు, %ఖ.ూ.వీ% విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి .ప్రవీణ్ గారు ,డైరెక్టర్ కోటగిరి .శ్రావణి గారు, ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు గారు ,తల్లిదండ్రులు, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.



# గొల్లపల్లి మండలంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జగిత్యాల జిల్లా నవంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా,ఆనందంగా ఉండి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ వారి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురాపుటి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురాంశెట్టి గౌతమ్.ఎం పి టీ సి దాసరి తిరుపతి గౌడ్,మాజీ సర్పంచ్లు.కందుకూరి శ్రీనివాస్.పురాంశెట్టి వెంకటేష్.రెవెళ్ల సత్య నారాయణ. మాజీ ఉప సర్పంచ్. కొండ వెంకటేష్ గౌడ్.అవునూరి శ్రీధర్. క స్తూరి హరికిరణ్.మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్ట లక్ష్మణావు. కొప్పుల జలంధర్ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపెల్లి గంగన్న. గుజిగేలా బుచ్చిరెడ్డి. తదకొండ విజయ్. ఓర్పు విజయ్. అధ్వకెట్ దిలీప్. ప్రవీణ్. దేవరకొండ శ్యామ్ బీసీ సెల్ అధ్యక్షుడు కాశ గంగాధర్ ఎల్లారపు లింగారెడ్డి.కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ల మహేష్ కార్యకర్తలు తడూరి సత్య నారాయణ. నల్ల రాంరెడ్డి. కట్కూరి రాములు.గడప రవి ఆకుల సుమన్ గౌడ్.మరియు తదితరులు పాల్గొన్నారు.

# నవ శకందీనిని మధిర నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరిస్తున్నాము

మేకల రమేష్ ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలో స్థానిక సితార ఫ్యామిలీ అండ్ రెస్టారెంట్ నందు నవశకం మధిర మండల నూతన అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు( గ్రామీణ వైద్యులు)మేకల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. నవశకం అనేది ఒక స్వచ్ఛంద సంస్థగా పనిచేస్తుందని దీని ద్వారా ఆపదలో ఉన్న వారికి అనాధలకు






చదువులో రాణిస్తూ ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవశకం చింతకాని మండల అధ్యక్షులుగా అంబేద్కర్ నాగరాజు ని నియమించడం జరిగింది అదేవిధంగా బోనకల్ మండలం అధ్యక్షులుగా తోటపల్లి సురేష్ ను నియమించడం జరిగింది అదేవిధంగా మధిర మండల నూతన అధ్యక్షుడిగా మధిర పట్టణానికి చెందిన మోదుగు కిరణ్ ను నియమించడం జరిగింది. త్వరలో ముదిగొండ మండల అధ్యక్షుడి ని కూడా నియమిస్తామని నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మోదుగు కిరణ్ శాలువాతో సత్కరించారు.



# హైదరాబాద్ నగరంలో వెంగళరావు డివిజన్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా నిలిచారు. ఆయన నాయకత్వంలోప్రభుత్వం విద్యా,వైద్య,వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది.ముఖ్యంగా ప్రజల పాలన %-% ప్రజల కోసం మహిళలకు ఉచిత బస్సు,పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం"కళ్యాణ లక్ష్మి","రైతు రుణ మాఫీ",రైతు భరోసా,"తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6కిలోలు ప్రతి ఒక్కరికి కుటుంబాలకు "సన్న బియ్యం"ఇందిరమ్మ ఇల్లు"200 యూనిట్ ఉచిత విద్యుత్,60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు"ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు వంటి పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని,ఆయనకు దీర్ఘాయుష్మత్వం కలగాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# "స్థానిక సమస్యలపై విఫలమైన కార్పొరేటర్!"

వాస్తవాలతో చుక్కలు చూపించిన మైలార్దేవ్పల్లి బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్రాజేంద్రనగర్.
ప్రజా గొంతుకమైలార్దేవ్పల్లి : స్థానిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఘాటు విమర్శలు చేశారు. ప్రజలకు మాటలు ఇచ్చి, వాటిని అమలు చేయకపోవడంతో పాటు,




గతంలో మీ రాజకీయ ఎదుగుదలకు తోడ్పడిన పట్లోళ్ల కుటుంబం పై చిల్లర ఆరోపణలు చేయడం తగదని అన్నారు."మీరు ఉన్న స్థానం, మీ కుటుంబం గుర్తింపు అన్నీ పట్లోళ్ల కుటుంబం వల్లే వచ్చాయి. వారి మీద అపనిందలు మోపితే, వాటిని మేము ఎలా సహిస్తాం?" అని వెంకటేష్ స్పష్టం చేశారు. ఇలా వ్యవహరిస్తూ ఉంటే, మీ భవిష్యత్తు రాజకీయాలు ప్రశ్నార్థకమవుతాయని కూడా హెచ్చరించారు.స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలు, డ్రేనేజ్ ఇబ్బందులు, రోడ్లు, వీధి దీపాలు వంటి అంశాల్లో కార్పొరేటర్ వైఫల్యం వల్లే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని వెంకటేష్ పేర్కొన్నారు.




# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ధోబ్బల వేణు

జగిత్యాల జిల్లా నవంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మకిలి ఇజ్రాయిల్ అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆ సమయంలో డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త బంగారు దీపక్ ని సంప్రదించగా,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వేణు కు సమాచారం అందించారు. వెంటనే వేణు స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇచ్చారు. వేణు మాట్లాడుతూ ప్రతి 4-5 నెలలకి ఒకసారి రక్తదానం చేస్తూ ఏ సమయంలో అయిన ఎక్కడ అయిన ఫోన్ చేసిన వెంటనే రక్తం, ప్లేట్లెట్స్ దానం చేస్తూ ఉంటాను. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వ్యక్తి డి.వేణు ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ యువజన సంఘాల సభ్యులు, బంధువులు పాలేపు రమేష్. ఆనందం స్నేహితులు అభినందించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం09నవంబర్2025



# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.జన్మదిన వేడుకలు 14 టైర్ టిప్పర్ యూనియన్ ఆధ్వర్యంలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/8నిర్వహించబడిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మణుగూరు మండలం 14 టైర్ యూనియన్ ఆఫీస్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు . హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ప్రభుత్వం ఆ విలంబిస్తున్నటువంటి పథకాలను వివరించారు. అసంఘటిత కార్మిక అనుబంధ సంఘాలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన పరిష్కరించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని సందర్భంగా తెలియపరచి రేవంత్ రెడ్డి .నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆకాక్షించారు. ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాక్షించారు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు . ఈ కార్యక్రమంలో 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,14 టైర్ టిప్పర్ యూనియన్ కమిటీ సభ్యులు, ఐ ఎన్ టి యు సి మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు ,మండలం మహిళా అధ్యక్షురాలు సౌజన్య . శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు ., మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా . బొగ్గు ముఠా యూనియన్ ప్రెసిడెంట్ రాంబాబు ,అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 08) సూర్యాపేట: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తా వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి కి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి సి ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్య రాజు నాయక్, నాయకులు కొండగడుపుల సూరయ్య, గోపగాని గిరి గౌడ్, జితేందర్, గుణగంటి మధు, నరేష్ గౌడ్, వెంకటేష్ నాయక్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బైరు వెంకన్నకు ఘన స్వాగతం పలికిన చిరంజీవి యువత అధ్యక్షులు పర్నె శివారెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) రామోజీ ఫిలిం సిటీ లోఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ (మ్యూజికల్ ఈవెంట్ )సంగీత కార్యక్రమానికి సూర్యపేట నుంచి రామోజీ ఫిలిం సిటీకి వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్అఖిలభారత చిరంజీవి యువత కార్యనిర్వాహణ అధ్యక్షులు బైరు వెంకన్న కి చౌటుప్పల్ లో ఘనంగా స్వాగతం పలికారు. చిరంజీవి అఖిల భారత యువత ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు మున్ముందు చేసే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అవయవ దాన కార్యక్రమం ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పర్నె శివారెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రమేష్ ,పెద్దగొని లింగస్వామి, గంగాపురం మహేశ్,చెరుకు లింగస్వామి, కానుగు గణేశ్, సంజయ్, శ్రీకాంత్, శివ అభిమానులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ ఉత్తమ విద్యకు మారు పేరు శ్రీ గాయత్రి కాలేజ్

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ లోని శ్రీ గాయత్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన కాలేజీ ఫెస్ట్ ఎల్బీనగర్ లోనీ పల్లవి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్



రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చౌటుప్పల్ లో కళాశాల స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అయినవని ఎందరో విద్యార్థులను మన దేశం లో మరియు విదేశాల్లో డాక్టర్ గాను,ఇంజనీర్లు గాను,అకౌంటెంట్ లు పని చేస్తున్నారు.. ఈ ఘనత శ్రీ గాయత్రి కాలేజీ కె దక్కిందన్నారు. క్రమశిక్షణ తో పాటు ఉత్తమ విద్యకు మారుపేరు శ్రీ గాయత్రి కాలేజీ. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కాలేజీని నడుపుతున్నామని తెలిపారు అత్యుత్తమ విద్యను అందించడానికి ఎల్లప్పుడూ ప్రయత్నం చేస్తున్నామని ఈ కాలేజీలో చదివే విద్యార్థి ఎలాంటి ఆందోళన భయం లేకుండా చదువుకోవడానికి అవకాశం ఉంటుందనిమోటివేషన్ క్లాసులు నేనే స్వయంగా ఇస్తానని అందుకే మాకు రాష్ట్రస్థాయి ర్యాంకు లు సాధ్యపడుతున్నాయని అప్సెట్ ఐఐటీల్లో మన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు శ్రీ గాయత్రి కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ చదువు ఒక్కటే జీవితాన్ని మార్చుతుంది చదువులో రాణిస్తే గౌరవం డబ్బు వాటంతట అవే వస్తాయని తెలిపారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన ఏజేకే అబ్దుల్ కలాం దేశానికి రాష్ట్రపతి అయ్యారని దానికి కారణం విద్య పేదవారికి ఆ పుట్టడం మన తప్పు కాదు కానీన్ పేదవారీగా చనిపోవడం మన తప్పని జీవితంలో ఉన్నత శిఖరాలని చేరుకొని మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు ఆటపాటలతో నృత్యాలతో కన్నుల విందు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ఆధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఐలయ్యకుటుంబానికిఉపాధ్యాయులు, ఎస్టీయూ సంఘ చేయూత

జగిత్యాల జిల్లా నవంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించడం జరిగింది .ఈ సందర్భంగా నిరుపేద నేపథ్యం ఉన్న ఐలయ్య కు భార్య ఇద్దరు పిల్లలను ఆదుకోవడానికి జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఎస్ టి ఐ ఉపాధ్యాయ సంఘం తమ వంతు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.మండల ఉపాధ్యాయులు 70 వేయిల రూపాయలు, జిల్లా పరిషత్ నామాపూర్ ఉపాధ్యాయులు 50 వేలు, జిల్లాలోని తెలుగు పండితులు ఒక లక్షా రూపాయలు, తాజాగా స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టియు) సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా ( పరిహారం) మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిలర్లు మచ్చ శంకర్, రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్,పెగడపెల్లి , ఎండపల్లి మండలాల అధ్యక్షులు అందే కిరణ్ కుమార్, గాలెటీ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక

ప్రజాగొంతుక(పాపన్నపేట, నవంబర్ 8) పాపన్నపేటలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద కేకు కట్ చేసి, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్





మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,నాగరాజు,జకరియా,ఇసాక్ తదితరులు పాల్గొన్నారు .




# డిస్కస్ విభాగంలో మాల్యాల విద్యార్థినీ కె. చంద్రకళ ప్రథమ స్థానం

ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 8జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం 14 సంవత్సరాల లోపు బాలురు, బాలికల విభాగానికి సంబంధించిన అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మాల్యాల మండలానికి చెందిన జెడ్‌పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని కె. చంద్రకళ (8వ తరగతి) డిస్కస్ త్రో విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోధ్యాయురాలు పి. నీరజ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థినీ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సీమ సింహం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

ముఖ్యమంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్శంషాబాద్. నవంబర్ 08(ప్రజా గొంతుక) శంషాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు, సామాన్యుల మనసుల్లో వెలుగొందే ఎనుముల రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ పథకాలను అమలుచేసే నేతగా



రేవంత్ నిలుస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలు పారదర్శకంగా కొనసాగుతుండటానికి కారణం ముఖ్యమంత్రి చూపుతున్న కర్తవ్యనిబద్ధత, ధైర్యస్వభావమని పేర్కొన్నారు.“మా ప్రియతమ నాయకుడు రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి. ప్రజా సంక్షేమం కొనసాగాలి. ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలి” అని సంజయ్ యాదవ్ ఆకాంక్షించారు.

# వెంకటాపురంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

వెంకటాపురం నవంబర్ (8) ప్రజా గొంతుక ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలో, మండల అధ్యక్షుడు డి టి సి పి చైర్మన్ చిడెం మోహన్ రావు, బాలసాని వేణు, మన్యం సునీల్, కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ లీడర్ చిడెం సాయికుమార్, మరియు రమేష్, మురళి, మాజీ వైస్ ఎంపీటీసీ రవి, ధర రవి,మరియు శ్రేణులు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గారి జన్మదిన సందర్భంగా వెంకటాపురంలోని ఆర్ అండ్ బి వసతి గృహం నందు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ నందు







రోగులకు పళ్ళు ఫలాలను అందించారు. ముఖ్యమంత్రి గారు చేపట్టిన కార్యక్రమాలు దృష్టిలో ఉంచుకుని రోడ్డు ర్యాలీ చేసి కాంగ్రెస్ శ్రేణులు వెంకటాపురం మొత్తం ర్యాలీ నిర్వహించారు.వారు చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తు చేసారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పీపీసీ సెంటర్ లు రేపటి లోగ ఓపెన్ చేయాలి



సి ఎం ఆర్ త్వరగా పూర్తి చేయాలని హన్వాడ ఉమ్మడి గండీడ్ మండలం నవంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో గల రైస్ మిల్లు ల తనిఖీగండీడ్ మండలం లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని మరియు వేపూర్ గ్రామం హన్వాడ మండలం ఎఫ్ పి షాప్ తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్‌లి అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ దేశాయి పల్లి గ్రామం మహమ్మాదాబాద్ మండలం లో గల ఐకేపీ నుంచి నడుస్తున్న వరి కొనుగోలు కేంద్రం తనిఖీ చేసారు అక్కడ ఏపీఎం సిబ్బంది పాల్గొన్నారు మిగిలిన అన్ని పీపీసీ లు రేపటికి ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లా లో సి ఎం ఆర్ డెలివరీ ఇప్పటికి 96% పూర్తి అయింది ఇంకా మిగిలిన 4% సంబందించిన 5 రైస్ మిల్లు లు 1)లక్ష్మి బాలాజీ 2) షిర్డీ సాయి 3) లక్ష్మి వెంకటేశ్వర 4) మంజునాథ 5) శ్రీ రామ హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్ మండలాల్లో గల రైస్ మిల్లు లను తనిఖీ చేశారు. రైస్ మిల్లు లు 24 గంటలు నడిపిస్తు సి ఎం ఆర్ త్వరగా పూర్తి చేయాలని రైస్ మిల్లుల యాజమాన్యం ని ఆదేశించారు అలాగే త్వరగా పూర్తి చేయించాలని ఆ మండలాల్ల సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్య గౌడ్ కు బాధ్యత అప్పచెప్పారు. మరియు పైన పేర్కొన్న ఐదు రైస్ మిల్లు లు సీఎం ఆర్ పూర్తి చేయకుంటే ఖరీఫ్ 2025-26 వారికి అలాట్మెంట్ చేయొద్దని డి సి ఎస్ వో, డి ఎం సి ఎస్ లను ఆదేశించారు.అలాగే గండీడ్ మండలం లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగింది అక్కడ గత వారం కింద కేజీబీవీ సందర్శించి గుర్తించి న సమస్యలు ఎంత వరకు పరిష్కారం అయ్యాయో అని పరిశీలన చేయడం జరిగింది, ఇంకుడు గుంత పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అలాగే విద్యాలయం లో సీసీ కెమెరా ల పని తీరును పరిశీలన చేశారు. అలాగే విద్యార్థిని లు వేయడం చూసి వారిని ప్రశంసించారు.అలాగే వేపూర్ గ్రామం హన్వాడ మండలం లో గల ఎఫ్ పి షాప్ నెంబర్ 14 తనిఖీ చేయడం జరిగింది అక్కడ డీలర్ కు అతేంటిఫికెషయిన్ సర్టిఫికెట్ లేకపోవడం మరియు ఎఫ్ పి షాప్ గురించి బోర్డు కూడా సరిగ్గా లేకపోవడం చూసి డీలర్ కు షోకాస్ నోటీసు ఇవ్వాలని హన్వాడ తహసీల్దార్ ను ఆదేశించారు, అక్కడ లబ్ధిదారులను బియ్యం బాగున్నాయ అని అడిగి తెలుసుకున్నారు.

## నిరుపేద ప్రజల గుండె ధైర్యం సీఎం రేవంత్ రెడ్డి...

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ,కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పండ్లు పంచి సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి పరుస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో విధాలుగా సొంత అన్నలాగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ దండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అలాంటి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ మంచిగా ఉండాలని, వారి యొక్క సేవలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడినారు. వారి హాయంలో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని, ఇంకా మరి ఎన్నెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మరోసారి వారికి జన్మదిన శుభాకాంక్షలు మండలం తరపున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



అమ్రాజ్ భాగ్యలక్ష్మి, నాయకులు జిల్లా సందీప్,పిన్నింటి నారాయణరెడ్డి, గిద్దల రమేష్, రామీని మదన్మోహన్, చెరుకూరి శ్రీనివాస్, మల్లారెడ్డి, గుర్రపుబాలరాజు ,అంబాలా ఆగయ్య గౌడ్, వేముల బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్, సిద్ధిరాములు, సిరిపాటి రామదాసు, ఇరుగు ప్రకాష్, భాస్కర్ రెడ్డి, దిడిగా రమేష్, మల్లేష్,దాసరం శ్రీనివాసరెడ్డి,నడిగొట్టు శ్రీకాంత్,నడిగొట్టు బిక్షపతి,మల్లేశం, నీల రమేష్, కొండ హరికృష్ణ ,కోక్కలకొండ బాబు, ఎద్దు నాగయ్య ,మల్గం శీను, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం



ప్రజా గొంతుక బచ్చన్నపేట : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్, సీపీఐ నాయకులు యూసుఫ్ గూడ ఏరియాలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.కులమత బేధాలు లేకుండా అన్ని సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో చోటు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ పెద్దదిక్కుగా ఉంటున్న చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని, జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్,కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, నెరేళ్ల రాజయ్య, నల్లగోని వేణు గౌడ్, ఆత్మకూరి హరిక్రిష్ణ, కల్లెం శైలజ, గున్నాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండల కేంద్రంలో రాజీవ్ స్మారక భవనంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ,మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్ ,మార్కెట్ డైరెక్టర్ గౌస్ ఖాన్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్.మాధగొని శేఖర్ పబ్బతి వెంకటేశం తూర్పునూరు లింగస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# లింగం గారికి జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 9) నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న లింగం గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు,మంచి మనసున్న మారాజు లింగం గారికి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటు, సద్దాం హుస్సేన్ ఎంఏ బీఈడీ. పి జి డి సి ఏ.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తాము



ప్రజా గొంతుక/హైదరాబాద్/బచ్చన్నపేటపదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలతో పాటు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆశీర్వాదాలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ ధీమా వ్యక్తం చేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఎర్రగడ్డ ఏరియాలో 401- 407 బూత్ ఏరియాలలో జనగామ రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి తదితరులతో కలిసి మాగంటి సునీతాగోపీనాథ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.రాష్ట్రంలో మూడేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, నియోజకవర్గంలో దివంగత మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్, భానుచందర్, సిద్ధారెడ్డి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తిని కలిగి గెలుపు ఓటములుసమానంగాస్వీకరించాలి.

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/8ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులకు సూచించారు. శనివారంరాష్ట్రస్థాయి 69వ బాల బాలికల కబడ్డీ పోటీలు పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఇఓ నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పది జిల్లాల క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎస్ఐ సురేష్, స్థానిక గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, బండారు సాంబ, గ్రామస్తులు, మండలం నుండి వేలాది మంది యువత పాల్గొన్నారు.